

# కుదిరిన పెళ్ళి

ఆసమయంలో గోపాలం ముఖ మండలం వర్షించబోయే మేఘంలా ఉంది. రాధగుండె దడదడలాడింది. అతని ప్రశ్న, ఆమాటలలోని భావాలు అర్థంకాక ... ఇంక ఆలోచించ లేక పోయింది.

"అబ్బాయిగూడా వచ్చి పిల్లని చూసుకుంటే బాగుండేది బావగారూ!" అన్నాడు సూర్యనారాయణ, శివరామయ్యగారి వెనుకనేవస్తూ.

"వాడి మొహం, వాడు చూసేదేమిటి! నా మాట కాదనడు. ఈకాలం పిల్లల్లాంటి వాడనుకున్నారా! ఇన్నేళ్ళొచ్చినా యెదుట నిలబడి మాట్లాడాలంటే గజగజలాడిపోతాడు. ఇంతకీ కొంపతీసి మీ అమ్మాయిగానీ అబ్బాయిని చూడందే పెళ్ళి చేసుకోను అనటల్లేదుగదా?" అంటూ గొల్లున నవ్వుకున్నారు.

"సరే! ఇక నేను వుంటాను. ముహూర్తం పెట్టించి వెంటనే వుత్తరం వ్రాస్తే నేనూ ఆ వేళకి వచ్చి "శుభం'! అంటాను. ఏమంటారు?" అన్నాడు శివరామయ్య.

"అలాగే, ఉత్తరం యెందుకు? రేపో, ఎల్లుండో మా బావమరిది వస్తాడు. వాడిచేత కబురు పంపిస్తాను" అన్నాడు.

"మంచిది. అలాగే చేయించండి" అంటూ బండి ఎక్కాడు శివరామయ్య. బండి ముందుకు సాగింది. సూర్యనారాయణగారు చెరువుకట్టదాకా వియ్యంకుడుగార్ని సాగనంపి ఇంటిముఖం పట్టాడు.

* * *

రాధపెళ్ళి పదిహేను రోజు లుందనగానే పెళ్ళి పనులతో ఇల్లంతా సందడిగావుంది. కొందరు చుట్టాలు అప్పుడే వచ్చి తిష్ఠవేశారు. సూర్యనారాయణగారు పెళ్ళికి కావల్సిన సరుకులన్నీ తెప్పిం





చేశారు. ఇంటినిండా కారము, పసుపు, దంచే వాళ్ళూ, పెసలు, మినుములూ విసిరేవాళ్ళూ, అప్పడాలు చేసేవాళ్ళతో నిండిపోయింది. పందిరికి తాటాకు తెప్పించి వీధిగోడ ప్రక్కగా పందె వేయించారు. పశువుల పాక ప్రక్కన దూలాలు, వాసాలు పడవేశారు. పందిరిని ప్రత్యేకంగా బావ మరిదికి పురమాయించాలని ఆయన ఉద్దేశ్యం. కానీ, వారం రోజుల క్రిందటే రావలసిన అతను యింతవరకూ రాలేదు.

ఆరోజు సాయంత్రం మూడుగంటలైంది. ఎండ నిప్పులుచెరుగుతున్నది. వీధివసారాలో కూర్చుని శుభలేఖలు వ్రాస్తున్నారు సూర్యనారాయణ గారు. అప్పటివరకూ ఇంటిపనులతో, బంధు వులతో సతమతమైన సుందరమ్మ వీధివసారాలోకి వచ్చి కొంగు పర్చుకుని నడుం వాల్చింది. ఒకసారి తలెత్తి భార్యని చూచి "గోపాలం రానేలేదే?" అన్నాడు.

"ఏమో! వాడికేం పనులొచ్చాయో! ముహూర్త నిర్ణయం విషయం వ్రాశారా!" అన్నది.

"రాయకపోవటమేమిటి? స్వయంగా వచ్చి ఇక్కడి పనులన్నీ చేయించాలి. అమ్మనిగూడా తీసుకురమ్మని రాస్తేనూ!"

"ఏమో మరి" అంది. మళ్ళీ ఎవరి పనుల్లో వారు మునిగిపోయారు.

"ఆమెకన్న చక్కనోడు, అతిలోకసుందరుడో యమ్మా ఆహా......ఆహా"......అంటూ లోపల పసుపుకొట్టేవాళ్ళ కూనిరాగాలుతోను, మధ్యా హ్నం నిద్రతీసి ఆకలితో దీర్ఘాలుతీసే పిల్లల ఏడు పులతోను ఇల్లు ప్రతిధ్వనిస్తోంది. వీధిలో ఒంటెద్దుబండి ఆగిన చప్పుడైంది. బండిలో నుంచి ఒక్క ఉరుకున లోపలకు వస్తున్న గోపా లాన్ని చూచి, "రావోయ్ రా! రా!" అంటూ అప్పుడే సన్నగా గురకతీస్తున్న భార్యని "ఏమేవ్! నిన్నే, మీ తమ్ముడొచ్చాడు లే! లే!" అంటూ లేపాడు.

మగతనిద్రలోనున్న సుందరమ్మ ఉలికిపడి లేచింది. ఎదురుగానున్న తమ్ముణ్ణి చూసి" అమ్మ రాలేదుట్రా"' అని సమాధానానికైనా ఎదురు చూడక "శాయమ్మా! తమ్ముడొచ్చాడు, కాళ్ళు కడుక్కునేందుకు నీళ్ళు పట్టుకురా!" అంటూ లోపలికి వెళ్ళిపోయింది. "వారంరోజులు ముందుగా

RATNAM'S N-OIL
అంగనరములు బలహీనతి చెంది, చిన్న దినచో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
మలక పేటబిల్డింగ్స్, అజంపూరాగార్ద్ రైట్ వద్ద, హైద్రాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

యాలక్కాయ, లవంగము
తాంబూలములకు
యిప్పుడు అక్కరలేగు.
రూచి RUCHI
సుగంధ ద్రవ్య సముదాయము
అన్ని కిరాణాకొట్లలో దొరకును.
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది.
నానాకాస్మటిక్సు, విజయవాడ-2.
VARIETY



సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యముగు సంతాన వతులుగ జేయును. అన్ని షాపుల దొరకును. సీసా 2-8-0
కృష్ణావేబరేటరీ బెజవాడ

రమ్మంటే ఇప్పుడా రావటం" అన్నారు నిష్ఠూరంగా బావమరిదిని.

మంచినీళ్ళగ్లాసుతో వచ్చింది సుందరమ్మ.

"అమ్మకి వంట్లో బాగుండటల్లేదు బావ గారూ! అదిగాక గేదె ఈనమోపై ఈ రోజో, రేపో అన్నట్లుంది. చేలకి నీళ్ళు పట్టే ఊడ్పుల పని పాలేళ్ళకి అప్పజెప్పి ఎంత త్వరగా రావాలన్నా ఈ రోజుకి అయింది. ఇంతకీ పెళ్ళి ఖాయమైనట్లేనా!" అన్నాడు.

"అయినట్లేనా ! ఏమిటోయ్ ! శుభలేఖలు వేయించటం గూడా అయిపోతేనూ!" అన్నాడు.

బండివాడు వక పెద్ద గోనె మూట, వక తట్ట తెచ్చి అరుగుమీద పెట్టటంచూసి "అవేమిటోయ్" అన్నాడు.

"పనసకాయలు, మామిడి పళ్ళు మన తోటలోవి బావా!" అన్నాడు.

"ఇవన్నీ ఏమిటోయ్" అని సన్నగా నవ్వి ఊరుకున్నాడు.

"రాధ ఇంట్లో లేదా బావా!" అంటూ ఇంట్లోకి జొరబడ్డాడు గోపాలం.

పడకగదిలో పందిరిమంచంమీద పడుకుని పుస్తకం చదువుకుంటోంది రాధ.

అకస్మాత్తుగా గదిలోకి జొరబడ్డ మేనమామని చూచి జారిపోతున్న పైటను పైకి లాక్కుంది. రాధని దీర్ఘంగా చూస్తూ నిలబడిపోయాడు గోపాలం. ఆ క్షణంలో రాధ వక వింతశోభతో మెరిసిపోతోంది. తెల్లకలువల్లాంటి కళ్ళు, గడ్డంక్రింద పెనరబద్దంత పుట్టుమచ్చ, సన్నగా చూడ ముచ్చటగా వుంది. గోపాలం మెల్లగా రాధ దగ్గరకు వచ్చాడు. అతని కాళ్ళు తడబడ్డాయి.

ఆమెకళ్ళల్లోకి చూస్తూ "రాధా! ఈ పెళ్ళి నీ కిష్టమేనా!" అన్నాడు.

రాధ తలవొంచుకుంది సిగ్గుతో.

"పాపిలే! జీవితాంతం నువ్వు సుఖంగా ఉండటమే నాకు కావలసింది" అంటూ వెనుదిరిగి గుమ్మం దాటాడు.

ఆసమయంలో అతని ముఖమండలం వర్షించబోయే మేఘంలా ఉంది. ఎప్పుడూ చిరునవ్వు నవ్వే మామయ్య, గంభీరంగా హాలాహలం మ్రింగిన పరమశివునిలా ఉండటం చూసిన రాధగుండె దడదడలాడింది. అతని ప్రశ్న, అతని మాటలలోని భావాలూ అర్థం కాలేదు. వకవేళ మామయ్య తనని... ...ఇంక ఆలోచించలేకపోయింది. గోపాలం ఎత్తుకు తగ్గ లావు, గ్లాస్కో పంచ, పొట్టిచేతుల తెల్లని చొక్కా, గిరజాలుతిరిగిన జుట్టు, ముఖ్యంగా ఆనందాన్ని చిందించే ముఖం, ఆకర్షణీయంగానే ఉంటాడు. రాధకన్నా మూడేళ్ళు పెద్దవాడు. వీళ్ళిద్దరిమధ్యా ఉన్న వత్యాసమల్లా చదువులోనే. రాధ బస్తీలో ఇంటర్ ప్యాసయింది. గోపాలంమాత్రం వాళ్ళ ఊళ్లోని హైస్కూల్లో ఫిఫ్త్‌ఫారమ్ వరకూ చదివి తండ్రిపోయి, పొలం, ఇల్లూ బాధ్యతలు నెత్తిన పడటంతో చదువుకు స్వస్తిచెప్పాడు. కానీ, వాళ్ళ ఊరి పంచాయితీ, అతని ఉత్సాహానికి, మంచితనానికీ మెచ్చి బోర్డు మెంబరుగా చేసింది. ఈసారి ఎన్నికలలో ప్రెసిడెంట్ అవాలని ఆవూరి ప్రజల కోరిక.

చిన్నతనంలో రాధ ఎక్కువరోజులు వాళ్ళ అమ్మమ్మగారింట్లోనే ఉండేది. తాతయ్య "రాధా గోపాలం" లను చెరొక తొడమీద కూర్చోబెట్టుకొని కథలు చెప్తూండేవాడు. గోపాలం వాళ్ళ నాన్న చూడకుండా రాధని గిల్లుతుండేవాడు. రాధ తాతయ్యతో ఫిర్యాదుచేస్తూ ఉండేది. ఆ వయస్సులో చెరువుగట్లు, చింతచెట్లు, ఇసుక దిబ్బలు వీళ్ళు తిరగనిస్థలమంటూ లేదు ఆ వూళ్లో. ఆ రోజుల్లో గోపాలం "నేను కాకపోతే నీకు మొగుడెవడొస్తాడే?" అనేవాడు రాధవీపుమీద చరిచి.

"ఎవడో వకడు నాకు నచ్చినవాడు. మనస్సు మెచ్చినవాడు" అనేది రాధ చేతులాడిస్తూ.

తర్వాత తాత చనిపోవడం, రాధ మెట్రిక్ ప్యాసయి కాలేజీలో జేరటం, నాలుగు సంవత్సరాల్లో చాలా మార్పులురావటం, ఈ రోజు మామయ్య ఈ విధంగా మాట్లాడటం, వకటొకటిగా స్మరణకి తెచ్చుకుంటూ పందిరిమంచంలోనే అతుక్కుపోయింది రాధ. వకవేళ తను మామయ్యకి ద్రోహం చేస్తున్నానేమో ! అనుకుని బాధపడింది.

"అదేమిటే! దీపమన్నా వేసుకోకుండా అట్లా పడుకున్నావ్ ?" అంటూవచ్చి తల్లి దీపం వెలిగించేదాకా రాధ స్వప్నావస్థనుంచి మేలుకోలేదు.

"ఏమే, అట్లా ఉన్నావ్" అంది కూతుర్ని దీర్ఘంగాచూస్తూ.

"ఏంలేదు" అంటూ వెళ్ళిపోయింది రాధ.

* * *

"హల్లో ! ఫ్రండ్స్, గుడ్ మ్యాన్" అంటూ చేతిలో వకకట్ట శుభలేఖలతో ప్రవేశించాడు రమణ హాస్టల్లోకి.

"ఏమిట్రా! ఏమిట్రా!" అంటూ చుట్టూ మూగారు బి.యే. ఆనర్సు విద్యార్థులంతా.

"మన పెళ్లోయ్" అన్నాడు, రకీమని.

"మనపెళ్ళా...?" అంటూ గుడ్లు తేలేశాడు శివం.

"అదేరా! నా పెళ్ళి"అన్నాడు.

మిత్రులంతా శుభలేఖలందుకుని రమణని విష్ చేశారు.

"ఒరేయ్ శివం బజారుదాకా పోదాం! రారా" అన్నాడు రమణ.

"బజారుకా!" అన్నాడు అనుమానంగా.

"రావోయ్, నాగమ్మా" అంటూ రోడ్డుమీదికి దారితీశాడు రమణ.

"ఏరా! ఇంతకీ నీ కాబోయే భార్యారత్నం ఎలా ఉంటుంది? చెప్పావు కాదేం?" అన్నాడు శివం.

"ఏమోరా! నే నాపిల్లను చూడనేలేదు !" అన్నాడు నిరుత్సాహంగా.

"చూడలేదూ!" రెట్టించాడు.

"ఊహూ!" అన్నాడు.

"అయితే పితృవాక్య పాలకుడునై మీ నాన్న ఏరిన పిల్లనే చేసుకోవాలనుకుంటున్నావా!" అన్నాడు.

"ఊ"నన్నట్లు తలూపి ఊరుకున్నాడు.

"ఛఛ, , నువ్వింత తెలివితక్కువవని చేస్తావని కలలోగూడా అనుకోలేదురా రమణా! మీ నాన్న పిల్లని చూడటం, ముహూర్తం పెట్టించటం, పెళ్ళి చేసుకోమనటం, నువ్వు గంగిరెద్దులా తలూపడం ఛీ! ఛీ!!...... వేరేమేమాత్రం పలికిందేం?" అన్నాడు.

"వదనుకుంటూ!" అన్నాడు రమణ.

"అర్థ దీ! అసలుసంగతి చెప్పవేం ? అందుకనే పిల్లని చూడకపోయినా ఒప్పుకున్నావ్". కాలేజీలో ఆదర్శం, అభ్యుదయం అంటూ లెక్చర్లిచ్చేవాడివి, వరకట్నం నశించాలని గొంతు చించుకునేవాడివి, ఏమైందిరా నీ అభ్యుదయం. కనీసం పిల్లని గూడా చూడలేదే! కట్నం చూసేసరికి మీ నాన్న చత్వారం కళ్ళకి ఏ పిల్లయినా నచ్చివుంటుంది! ఇంతెందుకూ! నువ్వాపిల్లని చూడలేదు. ఒకవేళ ఏదైనా ఆమెకి ఒక వంకవుంటే, రేప్పొద్దున మన ఫ్రెండ్సంతా నీ భార్యా రత్నాన్ని చూపమంటే ఎట్లా చూపగలవ్ ? నీకు నలుగురిలో ఎంత అవమానం ? ముఖ్యంగా ఆ సిరస్తాదారమ్మాయి (రోడ్డురోలర్) నిన్నెంత తాటాకులు కడుతుందో ఆలోచించావా ?" అంటూ ఒక్కబిగిన లెక్చరు దంచేశాడు శివం. రమణ ఆలోచనలో పడ్డాడు.

"ఏమిట్రా ఆలోచిస్తున్నావ్?" అని రెట్టించాడు.

"ఇప్పుడు నన్నేం చెయ్యమంటావురా! పిల్లని చూడకుండా చేసుకోవాల్సివచ్చిందని నాకూ బాధగానే వుంది. ఏం చెయ్యనురా" అన్నాడు అయోమయంగా!

"చేసేదేముంది" పెళ్ళి ప్రయత్నాలు ఆపి "పెళ్ళిచూపులు" జరిగే ఏర్పాటు చేయించమని మీ నాన్నకి రాయటమే!"

"అయ్యబాబోయ్, అట్లా అంటే మా నాన్న డొక్కచీరేస్తాడురా! ఆయన కెదురుగా వెళ్ళట మంటేనే నాకు భయం. ఏమైనా నన్ను కాపాడరా శివం" అన్నాడు చేతులు పట్టుకుంటూ రమణ.

ఇద్దరూ మెల్లగా ప్రక్కనేవున్న హోటల్లోకి దారితీశారు. శివం హోటల్ బల్లమీద చేతులాన్చి చాలాసేపు ఆలోచించాడు. శివాన్ని చూస్తూ రమణ కాలం గడుపుతున్నాడు.

ఉన్నట్లుండి "సరే, ఒక పని చెయ్" అన్నాడు.

ఏమిటన్నట్లు చూశాడు రమణ.

"నేను పెళ్ళికూతుర్ని చూడకుండా ఈ పెళ్ళికి ముహూర్తం పెట్టారుగాబట్టి, నవ్వంగా ఈ పెళ్ళి ప్రయత్నాలు ఆపి, పెళ్ళిచూపులకు ఏర్పాటు చేశారా సరేసరి. లేదా! ఇట్నుంచి ఇటే ఏ సన్యాసాశ్రమానికో, హిమాలయ పర్వతాలకో! అండమాన్ దీవులకో చెక్కేస్తానని, పెళ్ళిచూపుల ప్రయత్నం చేస్తే యిట్నుంచి యిటే పెళ్ళి పిల్లని చూసివస్తానని, వక్క ఎక్స్‌ప్రెస్ లెటర్ పడెయ్. ఏం జరుగుతుందో చూద్దాం" అన్నాడు శివం.

ఈ పద్ధతి రమణకి బాగా నచ్చింది. అతనికీ పెళ్ళికూతుర్ని చూడాలని తహతహగావుంది. "నువ్వు గూడా రావాలోయ్" పెళ్ళిచూపులకి. అన్నాడు రమణ శివాన్నుద్దేశిస్తూ.

ఈ మాటతో ఎగిరిపడ్డాడు శివం. తమాయించుకుని "నేనా......నేనెందుకులేరా.... అసలే పెళ్లిటూరు" చివరి మాటకి గుటక పడ్డది.

"అందుకే నిన్నూ రమ్మనేది" అన్నాడు, తన ధ్యానంగా, రమణ.


* * *

"పోస్టు" అన్న కేకతో అప్పుడే భోంచేసి చెయ్యి కడుక్కుంటున్న సూర్యనారాయణగారు వీధిలోకి వచ్చారు. "ఎక్స్‌ప్రెస్" లెటర్ అంటూ ఒక కవరందించాడు "పోస్టుమాన్" కవరందుకుని కాయితంమీద సంతకం చేశాడు.

అంతవరకూ పందిరికి గోతులుతీయిస్తున్న గోపాలం బావగారు సంతకంపెట్టి కవరందుకోవటంచూసి "ఎక్కడ్నుంచి బావా" అన్నాడు.

"అదేరా! వియ్యంకుడుగారి దగ్గర్నుంచి" అంటూ ఎండకి దృష్టి ఆనక వసారాలోకివచ్చి కవరు చింపి చదవటం మొదలుపెట్టాడు. ఉత్తరం చదువుతున్నంతసేపూ ఆయన ముఖంలోని మార్పుల్ని గోపాలం చదువ గల్గాడు. ఉత్తరంపూర్తయ్యేటప్పటికి ముచ్చెమటలు పోశాయి.చేతులు వణకటం ప్రారంభించాయి.

"ఏమేవ్! నిన్నే. ఎక్కడేడ్చావే?" అంటూ పెద్ద కేకలుపెడ్తూ వసారాలోనుంచి ఇంట్లోకి వెళ్ళాడు. గోపాలానికిదేమీ అర్థంగాక బావగార్ని అనుసరించాడు.సూర్యనారాయణకేకలతో వంటింట్లో పని చేసుకుంటున్న సుందరమ్మ, గదిలో పుస్తకం చదువుకుంటూన్న రాధ, కంగారుగా బయటకు వచ్చారు. రాధ గదిగుమ్మంముందు నిలబడి పోయింది. సుందరమ్మమాత్రం "ఏమిటా అరుపులు" అంటూ ముందుకొచ్చింది. "విన్నావా!



విన్నావా! ఇంత ... పెళ్ళిప్రయత్నాలన్నీ చేసుకున్నాక, పెళ్ళికొడుకు పిల్లని చూడాలని పట్టుబట్టాడుకాబట్టి పెళ్ళిప్రయత్నాలాపి, పెళ్ళి చూపుల ప్రయత్నాలు చేయమనీ, తన తొందరపాటుకు మన్నించమనీ, అబ్బాయి అమ్మాయిని చూస్తే కాదనడనీ, అప్పటికీ నవ్వు కోకపోతే చెవులు నులిమి వప్పిస్తానని, పిల్లని చూడందే పెళ్ళిచేసేట్టయితే సన్యాసుల్లో కలుస్తానని పిల్లవాడు రాసాడనీ, రేపు రైల్లో పిల్లని చూడటానికి అబ్బాయి వస్తాడనీ, కనుక ఆ ప్రయత్నాలు చేయమనీ, మరోలా భావించవద్దనీ వియ్యంకుడిగారి సారాంశం" అంటూ గుక్కతిప్పుకోకుండా చెప్పేశాడు.

ఈమాటలు విన్నవాళ్ళందరూ స్థాణువుల్లా నిలబడిపోయారు. గోపాలం రాధ నిలబడ్డ గుమ్మంకేసి చూశాడు. అప్పటికే రాధ అక్కడనుండి నిష్క్రమించింది. ఆరోజు ఆ ఇంటిల్లిపాది ముఖాలలో ఎక్కడా ఆనందంలేదు. అంతా ముభావనగా ఉన్నారు.

ఆరోజు పదిగంటలకి శివరామయ్యగారు, రమణ, శివం ముగ్గురూ బండిదిగారు. సూర్యనారాయణ గౌరవంగా అందర్నీ ఆహ్వానించాడు. రెండు గంటలకి పెళ్ళిచూపులు ఏర్పాటు చేయబడ్డాయి. ఇంటిల్లిపాదీ వరండాలో చేరారు. రాధని గదిలో నుంచి వాళ్ళమ్మ తీసుకువచ్చి తివాసీమీద కూర్చో పెట్టింది. రాధ అందం చూడగానే రమణకళ్ళు మిరుమిట్లుగొల్పాయి. శివం కళ్ళు చిట్లించాడు.

"ఇప్పుడేమంటావ్" అన్నట్లున్నాయి శివరామయ్య చూపులు.

రమణ కాసేపు తల దించుకుని మళ్ళీ తల ఎత్తాడు.

"చదువుకున్నదా!" అన్నాడు శివరామయ్యని చూస్తూ రమణ.

"నన్నడుగుతావేం? ఆ అమ్మాయినే అడుగు" అన్నాడు.

"చదువుకున్నారా!' అన్నాడు రమణ.

"ఆ" అంది. రాధ వినిపించీనట్టు.

"ఏం చదివారు?"

"ఇంటర్"

"సంగీతం వచ్చా"

సిగ్గుపడింది....."ఏదో కొంచంవచ్చు" అన్నాడు సూర్యనారాయణగారు.

ఇంకేం అడగాలన్నట్టు శివంవంక చూసాడు రమణ.

"ఒక పాటపాడిస్తారా!" అన్నాడు.

"ఒక పాట పాడమ్మా" అన్న తండ్రిమాటకి కాస్త అభిమానపడ్తూ, చివరకు ఒక పాట పాడింది.

"కొంచెం ఇంగ్లీషు చదివిస్తారా!" అన్నాడు శివం.

ఇంగ్లీషుపేపరు చదివింది రాధ.

"మాతృభాషను మర్చిపోలేదుగదా" అన్నాడు శివం.

అందరూ మౌనంగా వూరుకున్నారు.

"వంటచేయడం వచ్చా" అన్నాడు రమణ శివాన్ని అనరాతీసుకుని.

మౌనంగా తల ఊపింది రాధ.

"లేచి కొంచందూరం నడుస్తారా!" అన్నాడు శివం.

ఇన్నాళ్ళు ... వింటుంటే రాధకి కళ్ళనీళ్ళు పర్యంతమైంది.

తల్లి కూతుర్ని లేవదీయబోయింది.

"మీరెందుకు లేవదీయటం? ఆమె లేవలేదా!" అన్నాడు శివం.

రాధకళ్ళుపెద్దవిచేసి శివాన్ని చుర చురా చూసి లోపలకు వెళ్ళిపోయింది.

"ఏరా! ఏమంటావ్?" అన్నాడు శివరామయ్య కొడుకుతో.

మౌనంగా రమణ శివం వంక చూశాడు. శివం తలాడించాడు.

"ఇష్టమేనా!" అన్నాడు తండ్రి. రమణ తలాడించి వీధి వసారాలోకి వచ్చేశాడు.

"చూశారా బావగారూ! ఈకాలం పిల్లలే ఇంత. ఇంత రాద్ధాంతంచేసి చివరకు వప్పేసుకున్నాడు. ఇంక మాకే అభ్యంతరమూ లేదు. అనుకున్న ముహూర్తానికే పెళ్ళి జరిపించేట్లు చూడండి" అన్నాడు శివరామయ్య వీధి వసారాలోకివస్తూ.

"అలా జరగదు!"

అంతా కంగారు పడ్డారు. చుట్టూ చూశారు. గదిగుమ్మంలో కర్టెను ఒకచేత్తో పట్టుకు నిలబడ్డ రాధ "అలా జరగటానికి వీల్లేదు" అంది మళ్ళీ గంభీరంగా.

సూర్యనారాయణ కలవరపడిపోయాడు.

శివరామయ్య నోరు తెరుచుకు నిలబడిపోయాడు. రమణ, శివం, కొంచం దూరంలో ఉన్న గోపాలం

(47-వ పేజీ చూడండి)

మేము. ప్రతి నమస్కారం చేసి—కుర్చీలు చూపించా
ాయన మాకు.

"మీరు మా దగ్గరకు వచ్చి మా అమ్మాయిని
ు అబ్బాయికి చేసుకోండి" అని అడగవలసింది
ోయి—మావాడు చేసిన పొరబాటుకు మేమే—మీ
దగ్గరకు రావలసి వచ్చింది" అంటూ కూర్చు
న్నారు విశ్వనాధంగారు.

"ఏం చేశాడు మీవాడు ? పొరబా టేమిటి ?
ాకు అర్థం కావటంలేదు—త్వరగా చెప్పండి!"
న్నారాయన అయోమయంగా.

"ఇది చూస్తే అంతా మీకే తెలుస్తుంది!
ు అమ్మాయి నాకు వ్రాసిన ఉత్తర మిది"
ంటూ కోటు జేబులోంచి ఒక కవరు తీసి ఇంజ
ీరుగార్కి అందించారు విశ్వనాధంగారు. ఆయన
ది చదువుతున్నంతసేపూ ఆయన ముఖ కవళికల్ని
మనిస్తూ కూర్చున్నాను నేను. పూర్తిగా చదివే
సప్పటికి ఆయన ముఖం నల్లబడింది. చేతి
రుమాలుతో చెమట తుడుచుకున్నాడు ఆయన!

"ఇంతకీ మీ అబ్బాయి ఎక్కడున్నాడు ?" అని
డగల్గా డెలాగ్.

"అదేనండీ ! నాలుగు రోజుల క్రితం కాలేజి
డిబేట్‌లో వివాహం గురించి మాట్లాడి మీచేత
సన్సు ప్రయిజు పొందాడు". "అన్నట్లు అతని
ఫోటో ఒకటి నాదగ్గరే ఉంది"...అంటూ నా పర్సు
నుంచి రామం ఫోటో ఒకటి తీసి యిచ్చాను.

(౪౬-వ పేజీ తరువాయి)

ఫోటోలో రామాన్ని సులువుగానే ఆనవాలు పట్టా
రాయన.

"జరిగిపోయిందేదో జరిగిపోయింది. విశ్వనాధం
గారూ, మీరూ కూడా పరువు ప్రతిష్ఠల్ని
గడించి పెద్దమనుషులుగా చలామణి అవుతున్నారు.
ఇంతవరకూ గుట్టుగా సాగినదాన్ని ఇప్పుడు మాత్రం
రట్టు కెందుకు ఈడ్చుకోవాలి ? ఏదో పెద్దలు
మీరిద్దరూ ఒక రాజీకి వచ్చి—వాళ్లిద్దరకూ ఆ
మూడుముళ్లూ వేయిస్తే బాగుంటుంది".
లోపల ఒకమూల భయంతో నరాలన్నీ బిగుసుకు
పోతున్నా — ధైర్యంచేసి అనగలిగాను. చిన్నవా
ణ్ణయినా నా సలహా—వాళ్లిద్దరికీ నచ్చింది.

అంతలోనే పైనుంచి పుస్తకాలు తీసుకుని
కాలేజీకి వెళ్లే ప్రయత్నంలో క్రిందకు దిగుతున్న
సుగుణను పిలచారు ఇంజనీరుగారు. "ఏవమ్మా ?
నీకు ఇతన్ని పెళ్లి చేసుకోవటం ఇష్టమేగా" అని
సూటిగా ప్రశ్నించారు...ఉత్తరం గొడవ ఎక్కడ
వస్తుందో అని బిగుసుకుపోయాను నేను. వాకిట్లో
తలుపు దగ్గర నుంచుని అంతా వింటున్న రామం—
సుగుణకు కనబడేలా వచ్చి "నీకు పుణ్య
ముంటుంది ఒప్పుకోవూ" అన్నట్లు దీనంగా చూసి
ఒక నమస్కారం పెట్టాడు. సుగుణకు నవ్వూ,
సిగ్గూ ముంచుకొచ్చాయి. "మీ ఇష్టమే నా యిష్టం

అంటూ—గబగబా వెళ్లిపోయి తనకోసం రెడీగా
ఉన్న కారులో కూర్చుంది. అక్కడే నిలబడి కొంత
జపం చేస్తున్న రామం నాకు కృతజ్ఞతతో గుడ్‌బై
చెప్పి—అదే కారులో వాడూ ఎక్కేసరికి నాకు
ఆశ్చర్య మేసింది.

* * *

ఈ సంఘటన జరిగిన రెండు నెలలకు—ఇంజ
నీరుగారి కనిష్ఠ పుత్రిక సుగుణకు రామంతో
వివాహం సలక్షణంగా జరిగిపోయింది. ఆ సంద
ర్భంలో మా మిత్రులందరకూ టీపార్టీ యిస్తూ—
రామం—నన్ను మెచ్చుకుని—నావల్లనే తనకు—తావల
చిన కన్యతో వివాహం అయినందుకు కృతజ్ఞతలు
తెలిపాడు. నేను వాడి కృతజ్ఞతకు సమాధానం
చెబుతూ—ఆనాడు నేను సుగుణ రాసినట్లుగా—ఒక
లెటర్ వ్రాసి విశ్వనాధంగార్కి పోస్టు చేసిన దగ్గర
నుంచి జరిగినదంతా చెప్పాను! అంతా విని
"సుగుణ హేండ్ రయిటింగ్ నీ కెలా తెలుసు ?"
అని ప్రశ్నించాడు అవధాని.

"డిబేట్‌లో సుగుణ కూడా పే రిచ్చింది. ఆ
పేరు ప్రక్కన సుగుణ సంతకం పెట్టింది. ఆ
సంతకంలోని అక్షరాల పొందికను చూసి అనుక
రించాను. దేవుని దయవల్లా—రామం చేసుకున్న
అదృష్టంవల్లా—నా ప్రయత్నం ఫలించింది. మొత్తా
నికి హంసగమనను వివాహం చేసుకున్న రామాన్ని
అభినందిస్తున్నాను" అంటూ రామం దగ్గర సెలవు
తీసుకుని బయట పడ్డాను మిత్రద్వయంతో! ★

---

ంతిబొమ్మల్లా చూస్తూ నిలబడిపోయారు.

"రాధా" గట్టిగా అరిచాడు సూర్యనారాయణ.

"నాకీపెళ్ళి యిష్టంలేదు నాన్నా" అంది ఖచ్చి
ంగా.

సూర్యనారాయణలో ఉద్రేకం పొంగుకొచ్చింది.
బగబా రాధదగ్గరకు వెళ్ళి చెంప ఛెళ్ళుమనిపిం
ాడు.

ఈ దృశ్యం చూసిన రమణ, శివంలు ఎగిరి వక్క
ంటులో వీధిలోపడ్డారు.

రాధకళ్ళవెంట కన్నీళ్ళు ముత్యాల్లా రాలిపోతు
న్నాయి. చేత్తో చెంప అదిమిపట్టుకుని "ఏమైనా
ాకీపెళ్ళి యిష్టంలేదు నాన్నా!" అంది గద్గది
ంగా.

సూర్యనారాయణగారు మళ్ళీ చెయ్యెత్తారు.

ఆ చెయ్యి ఆమెచెంపని చేరకముందే గోపాలం
రుగెత్తుకువచ్చి పట్టుకున్నాడు.

రాధ వక్క ఉదుటున లోపలికి వెళ్ళిపోయింది.
ందరమ్మ ఈ ప్రపంచంతో సంబంధం లేనట్లు
చేతనంగా వుండిపోయింది.

గోపాలం "ఏమిటి బావా! చిన్నపిల్ల ఏదో తొందర
డి అంటేమాత్రం చెయ్యిచేసుకుంటారా !"
ంటూ సావిట్లోకి త్రోసుకొచ్చాడు.

# కుదిరిన పెళ్లి

(19-వ పేజీ తరువాయి)

మందరమ్మగారు అప్పటికి తేరుకుని గదిలోకి
వెళ్ళింది.

"ఏదో బావగారూ! అమ్మాయి చిన్నతనంవల్ల
అంటోంది. ఇంకా పెళ్ళి ఎనిమిదిరోజు లుందిగా !
నెమ్మదిగా చెప్పిచూడండి. మేం వస్తాం" అన్నాడు
శివరామయ్య.

"అక్కర్లేదు బావగారూ! దాని విషయం
ఏదో యిప్పుడే తేల్చేస్తాను" అంటూ సూర్యనారా
యణగారు రాధ గది గుమ్మంవైపు నడిచారు.
గోపాలం గూడా బావగార్ననుసరించాడు.

"అవునమ్మా! మామయ్యని చేసుకుంటే
మాత్రమేం? వాళ్ళు చదువుకున్నారన్నమాటే
గాని వాళ్ళలో మానవత్వం వకింతైనావుందా!
సంతలోవున్న పశువుకన్నా హీనంగా చూశారే !
వాళ్ళిష్టమైన ప్రశ్నల కన్నిటికీ నేను సమాధా
నాలు చెప్పానే, మరి నా ప్రశ్నలకి వాళ్ళు జవాబు
చెప్పగలరా! అదే నేనడిగితే ఏమయ్యేది? అన్నింటికీ
నేను తలూపాలనే పద్ధతేవుంటే నన్నింతవరకూ
ఎందుకు చదివించారు? నాలో విజ్ఞానాన్ని ఎందుకు
పెంపొందించారు? అదీగాక వాళ్ళకీ మామయ్యకీ
వున్న తేడా అల్లా చదువులోనేగదా! అయినా చదువు
విషయంలో నాకులేని పట్టింపు మీకెందుకు ?
మనసులు కలవని మనుష్యులతో జీవితం గడపడం
కంటే చావటం మేలు. అదే నా కోరిక."

ఈ మాటలు విన్న రాధతండ్రి అప్రయత్నంగా
గోపాలాన్ని చూశాడు. గోపాలం తలవంచుకున్నాడు.

పైపంచతో ఆనందభాష్పాలు తుడుచుకుంటూ
వీధి వసారాలోకి వచ్చిన సూర్యనారాయణగార్ని
చూసి "ఏం బావగారూ అమ్మాయి ఒప్పుకుందా!"
ఆదుర్దాగా ప్రశ్నించాడు శివరామయ్య. పదివేలు
ఎక్కడపోతాయోనన్న ఖంగారు స్ఫురిస్తోంది ఆ
మాటల్లో!

"ఆ!" అన్నాడు సూర్యనారాయణ.

"అయితే ముహూర్తంవేళకి తరలివస్తాం"
అన్నాడు.

"అందరూ వద్దు బావగారూ! మీ రొక్కరూ
వచ్చి మదర్పిత చందనతాంబూలం స్వీకరించండి.
ఈలోగా మీకొక క్రొత్త శుభలేఖపంపుతాం"అన్నాడు.

శివరామయ్య అంతా గ్రహించి "వస్తా"
అంటూ వీధి గుమ్మంవైపు నడిచాడు.

"ఉంటాం బావగారూ!" అన్నాడు సూర్య
నారాయణగారు వీధిలోకివచ్చి సాగనంపుతూ. ★